క్లుప్తంగా

సింహ వాహనంపై శ్రీనివాసుడి వైభవం



బొమ్మనహాళ్: మండల కేంద్రంలో వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి సింహ వాహనంలో ఊరేగారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉదయం నుంచి పవిత్ర గంగాజలాభిషేకం, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, విశేష పుష్పాలంకరణ, మహామంగళ హారతి, అన్నప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలకరించిన సింహ వాహనానికి ఉభయదాతలు ప్రత్యేక పూజలు చేశారు. అందంగా అలంకరించిన వాహనంలో శ్రీదేవి, భూదేవి సమేతంగా ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు.

నేడు రక్తదాన శిబిరం

కంబదూరు: స్థానిక చెక్‌పోస్టు ప్రాంతంలోని ఆర్డీటీ కార్యాలయంలో గురువారం ఉదయం 9 గంటలకు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని ఏటీఎల్ జయచంద్రారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని యువత, ఆసక్తి ఉన్న వారు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు.

గుండెపోటుతో వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి



సురేంద్ర బాబు మృతదేహానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ కాపు

బొమ్మనహాళ్: మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పయ్యావుల సురేంద్ర బాబు (52) గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి, ఆయన తనయుడు కాపు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. సురేంద్రబాబు మృతదేహానికి పూలమాల వేసి నివాళ్ళురించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు పయ్యావుల సత్యన్న, పరమేశ్వర, నాయుడు, బసవరాజు, డాక్టర్ బసప్ప, లక్ష్మీనారాయణ, కోటేశ్వరరెడ్డి, వన్నూరు స్వామి, బుజ్జి, మారుతి తదితరులు పాల్గొన్నారు.


వందశాతం పనులు కల్పిస్తాం



హోతూరు రహదారి వద్ద ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఏపీఓ విమల

ఉరవకొండ: మండలంలో ఉపాధి హామీ పనులకు వందశాతం కూలీలకు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని ఏపీఓ విమల తెలిపారు. బుధవారం పట్టణ శివారులోని హోతూరు రహదారి వద్ద జరుగుతున్న కందకాల పనులను పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల్లోపు మాత్రమే పనులు చేయాలన్నారు. పగటి ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదు అవుతుండటంతో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ.. మండలంలో 5 వేల మంది కూలీలకు పనులు కల్పించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. ప్రస్తుతం 3 వేల మంది కూలీలు పనులకు హాజరవుతున్నారన్నారు. మిగితా 2 వేల మంది కూలీలు కుడా పనులకు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. కూలీలకు బిల్లులు కుడా సకాలంలో అందేలా చూస్తామన్నారు.

భక్తిశ్రద్ధలతో షబ్-ఏ-ఖద్ర్ వేడుకలు



మక్కా మసీదులో నమాజ్ చేస్తున్న ముస్లింలు

రాయదుర్గంటౌన్: పట్టణంలో ముస్లింలు మంగళవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకూ షబ్-ఏ-ఖద్ర్ వేడుకలను (ఖురాన్ అవతరించిన రాత్రి) భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని జామియా మసీదు, మక్కా మసీదు, కుబా మసీదు, టిప్పు సుల్తాన్ జామియా మసీదు, బిలాల్, ఫిర్దోస్, ఉస్మాన్, దర్గా మసీదుల్లో ప్రత్యేక తరావీ నమాజ్ చేశారు. ఈ రోజుల్లో దివ్యఖురాన్ అల్లా అవతరింప చేసినట్లు మౌల్వీలు తెలిపారు. రమజాన్ మాసం చివరి దశకంలో బేసి రాత్రుల్లో ఆ శుభరాత్రిని వెదకమని అల్లా ప్రవక్త మహమ్మద్ (సొఅసొ) ఉపదేశించారు. రాత్రంతా జాగరణ చేస్తూ ఖురాన్ పఠనంతోపాటు తహజూద్, సలాతుల్‌జవ్వి నమాజ్ పఠించారు. ఫిత్రను పండుగ నమాజ్‌లోపు కచ్చితంగా చెల్లించాలన్నారు.

ఇంటింటికీ సంక్షేమం.. అదే మా ధ్యేయం

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో విప్ కాపు, ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే విశ్వ



కణేకల్లు: సంక్షేమ పథకాలను వివరిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



ఉరవకొండ రూరల్: ఆమిద్యాలలో పథకాలపై అభిప్రాయం తెలుసుకుంటున్న ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే విశ్వ

కణేకల్లు: ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలను అందించడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. టీడీపీ పాలనలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకే మేలు జరిగిందన్నారు. అయితే వైఎస్సార్‌సీపీ మాత్రం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించి అందూ సుఖసంతోషాలతో ఉండేలా చేసిందన్నారు. మండలంలోని ఎస్.హనుమాపురంలో బుధవారం 'గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, హర్షవర్ధన్‌లతో కలిసి విప్ కాపు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. పథకాలన్నీ సక్రమంగా అందుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. అమ్మఒడి, వైఎస్సార్ పింఛన్, ఆసరా, జగనన్న చేయూత, రైతుభరోసా తదితర పథకాలన్నీ జగనన్న సీఎం అయ్యాకే తమకు అందుతున్నాయని.. ఎల్లవేళలా అండగా నిలిచి జగన్ రుణం తీర్చుకుటామని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విప్ కాపు మాట్లాడుతూ.. జగనన్న పాలనలోనే పేదలకు సంక్షేమ పథకాలందుతున్నాయన్నారు. చంద్రబాబు పాలనలో సంక్షేమానికి వెచ్చించాల్సిన నిధులన్నీ నీరు-చెట్టు పథకం పేరుతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పందికొక్కులా మెక్కేశారన్నారు. పేదలకు జగనన్న మంచి చేస్తుంటే టీడీపీ నాయకులకు కడుపులో మంటపడుతోందన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజల్లో వైఎస్సార్‌సీపీకి ప్రజాదరణ పెరుగుతుండటం చూసి ఓర్వలేకపోతున్నారన్నారు.

కాలవా.. ఎవరేం చేశారో తేల్చుకొందామా?

టీడీపీ పాలనలో అభివృద్ధి పనులు ఏ మేరకు జరిగాయి? ప్రజలకు ఎంత మేలు జరిగిందో తేల్చుకొందాం రమ్మంటూ విప్ కాపు మాజీ మంత్రి కాలవకు సవాల్ విసిరారు. గురువారం హనుమాపురంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొంటాను. నీ తొత్తులతో కలిసి నీవు కూడా రా.. ఏ ఇంటికీ ఎంత లబ్ధి చేకూర్చారో చెప్పు? ఆ తర్వాత మేమంత లబ్ధి చేకూర్చామో చెబుతాం.. ఆ తర్వాతలో ఊళ్లో ఏఏ అభివృద్ధి పనులు నీవు చేశావో చెప్పు.. మేం చేసింది చెబుతామంటూ సవాల్ విసిరారు. సవాల్ స్వీకరిస్తున్నానంటూనే ఏదో ఒక డొంకు తిరుగుడు మాటలు చెప్పి తప్పించుకోవడం కాలవకు అలవాటుగా మారిందని మండిపడ్డాడు. నీకు దమ్ము, ధైర్యముంటే ఎస్.హనుమాపురంకు రా అంటూ సవాల్ విసిరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గౌని ఉపేంద్ర రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు డి.పద్మావతి, ఎంపీపీ సంధ్య, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడుపాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, కార్యదర్శి ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, మండల జేసీఎ కన్వీనర్ హనుమంతరావు, మండల అగ్రిబోర్డు చేర్మన్ ఆలేరి లక్ష్మీ కాంతరెడ్డి సర్పంచులు ఫణీంద్ర, భాస్కర్‌రెడ్డి, ప్రకాష్‌చౌదరి, తిప్పారెడ్డి, నాయకులు యంద్రకాయల వన్నూరప్ప, కెనిగుంట రామిరెడ్డి, గౌని శ్రీనివాసరెడ్డి, సొల్లాపురం జగన్మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సోమలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఉరవకొండ రూరల్: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ తలారి రంగయ్య అన్నారు. బుధవారం మండలంలోని ఆమిద్యాలలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందించారు. పథకాలు ఎలా అందుతున్నాయంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని చిన్న చిన్న సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారులతో అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు కుట్రతో సీబీఐ ఏకమై వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసును ఏకపక్షంగా వైఎస్ అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి హత్య చేయించారనే కోణంలో విచారణ కోసం భాస్కర్‌రెడ్డిని అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. ముందుగా అవినాష్ రెడ్డి, భాస్కర్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదు, ఈ హత్యకు పలు రకాల కారణాలు ఉన్నాయని వివేకానందరెడ్డి కూతురు సునీత పలు సందర్భాల్లో విలేకరుల సమావేశంలో తెలిపారన్నారు. వాటిపై విచారణ చేయకుండా రాజకీయ కుట్ర కోణంలో వైఎస్సార్‌సీపీని బలహీన పర్చాలనే ఉద్దేశంతో సీబీఐ ఏకపక్షంగా విచారణ చేయడం సరైంది కాదన్నారు. అంతేకాకుండా రామోజీరావు శ్రీరాం చిట్ ఫండ్‌కు సంబంధించిన డబ్బును అక్రమంగా దారి మళ్లించారన్నారు. వీటిపై విచారణ చేయాలని సుప్రీం కోర్టు సీబీఐకి ఆదేశాలిచ్చింది. వీటిపై ప్రచారం చేయని కొన్ని పచ్చపత్రికలు వైఎస్సార్‌సీపీ పార్టీపై బురద జల్లేందుకు అసత్య ప్రచారారు చేస్తున్నాయన్నారు. ఏది మంచి ఏది చెడు అనే విషయాన్ని దేవుడు, ప్రజలు పరిశీలిస్తున్నారన్నారు. టీడీపీకి గట్టిగా బుద్ధి చెప్పి ఇంటికి సాగనంపాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరాములు, ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీపీ చందాచంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, సచివాలయాల కన్వీనర్ తేజోనాథ్, పెన్నహోబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అశోక్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుంకన్న, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గోవిందు, ఎంపీడీఓ చంద్రమౌళి, యువజన నాయకుడు రాజేష్, పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పక్కదారి పడితే చర్యలు



ఎంఎల్ఎస్ పాయింట్ గోడౌన్ రికార్డులను తనిఖీ చేస్తున్న ఆర్డీఓ నిశాంత్‌రెడ్డి

కళ్యాణదుర్గం: పేదలకు అందించే రేషన్ బియ్యం పక్కదారి పడితే చర్యలు తప్పవని ఆర్డీఓ నిశాంత్ రెడ్డి హెచ్చరించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని ఎంఎల్ఎస్ పాయింట్ గోడౌన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్‌లో ఉన్న స్టాక్ నిల్వ, రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం నుంచి చౌకధాన్యం డిపోలకు వచ్చిన స్టాకు వివరాలను మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. బియ్యం సరఫరాలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదన్నారు. కార్యక్రమంలో గోడౌన్ స్టాకిస్టు సుబ్రహ్మణ్యం, సీఎస్‌డీటీలు శ్యాంరాయ్, గుర్రం ప్రమీల పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

రాయదుర్గం రూరల్: మండలంలోని కెంచానపల్లి గ్రామంలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ విద్యావతి, ఎంపీడీఓ కొండయ్య తెలిపారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి నేతృత్వంలో ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

'బాబు.. ప్రజలు నిన్ను నమ్మరు'



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న విప్ కాపు, ఎంపీ తలారి రంగయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

కణేకల్లు: మూడు సార్లు అధికారంలో ఉంటూ ఇచ్చిన హామీలను నెరవేర్చని మోసగాడు చంద్రబాబు కావాలా? చెప్పినవన్నీ అమలు చేసి అన్నీవర్గాల వారికీ మేలు చేస్తున్న మంచి వ్యక్తి జగనన్న కావాలా? ఒక్కసారి ఆలోచించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. 600 పైగా హామీలిచ్చి అందరినీ మోసం చేసిన బాబును నాల్గోసారి మీరంతా నమ్ముతారా? అంటూ ప్రజలను అడగగా.. మేం నమ్మం బాబూ! అంటూ సమాధానమిచ్చారు. మండలంలోని ఎస్.హనుమాపురంలో సచివాలయం, ఆర్బీకే భవనాలను ఎంపీ తలారి రంగయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మతో కలిసి విప్ కాపు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో విప్ కాపు మాట్లాడారు. నోటికెంతొస్తే అంత మాట్లాడి హామీలిచ్చి మోసం చేసిన మోసగాడు, దుర్మార్గుడు, నీచుడు చంద్రబాబు అన్నారు. జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 98 శాతం మేరకు నేరవేర్చారని.. అందుకే మేమంతా ధైర్యంగా ప్రజల్లో వెళ్లి ప్రభుత్వం చేసిన మంచి గురించి చెబుతున్నామన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు పందికొక్కులా ప్రజాధనాన్ని మెక్కిన కరుడుగట్టిన పచ్చదొంగలు మినహా ప్రజలెవ్వరూ బాబును నమ్మడం లేదన్నారు. ధన దాహంతో ప్రజల రక్తం తాగడమే వారి పని అని విమర్శించారు. అందుకే ఈ పచ్చదొంగలు మళ్లీ టీడీపీ అధికారంలో రావాలని కోరుకుంటున్నారన్నారు.. ఊళ్లలో ఊరికే ఉండక బాబును పొగడ్తూ జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టుకొన్నారని మండిపడ్డారు. టీడీపీ హయంలో కంటే జగనన్న పాలనలో ఎంతో మేలు జరిగిందని వెల్లడించారు. టీడీపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో రాయదుర్గం పీఆర్ డీఈఈ రామ్మోహన్‌రెడ్డి, ఏడీఏ లక్ష్మానాయక్, తహసీల్దార్ రజాక్‌వలీ, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏఓ శ్రవణ్‌కుమార్, పీఆర్ జేఈ చెంచయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ భోజరాజనాయక్, జెడ్పీటీసీ సభ్యురాలు డి.పద్మావతి, ఎంపీపీ సంధ్య, కణేకల్లు పీఏసీఎస్ అధ్యక్షులు పైనేటి తిమ్మప్పచౌదరి వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తనీయొద్దు



మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకట్ నాయుడు

బ్రహ్మసముద్రం: మండల పరిధిలోని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ వెంకట్‌నాయుడు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యపై దృష్టి సారించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు సర్పంచులతో మమేకమై పనులు చేపట్టాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బ్రహ్మసముద్రం: మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి సమీపంలో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. రాయదుర్గం మండలం బానేపల్లికి చెందిన శ్రీనివాసులు మద్యం సేవించి ద్విచక్ర వాహనంపై గొంచిరెడ్డిపల్లి నుంచి స్వగ్రామానికి బయలుదేరాడు. నాగిరెడ్డిపల్లి సమీపంలో స్పీడ్ బ్రేకర్ వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాడు. దీంతో శ్రీనివాసులు ద్విచక్ర వాహనంతో పాటు మరో ద్విచక్ర వాహనం కూడా కంపచెట్లలోకి దూసుకెళ్లాయి. ఈ ప్రమాదంలో శ్రీనివాసులు తలకు బలమైన దెబ్బలు తగిలాయి. చెవి, ముక్కు, నోటి నుంచి రక్తం రావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. అటుగా వస్తున్న ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజినేయులు, వీరశైవ లింగాయత్ రాష్ట్ర డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి తదితరులు గాయపడిన శ్రీనివాసులును తమ వాహనంలో కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని మంత్రి ఉషశ్రీచరణ్‌కు తెలపడంతో వెంటనే స్పందించారు. పీఏ దాసన్నకు సమాచారం ఇవ్వడంతో ఆయన కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి చేరుకుని గాయపడిన వ్యక్తిని పరామర్శించారు. అనంతరం క్షతగాత్రుడిని మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పాలనపై ప్రజల సంతృప్తి



ఉరవకొండ: కుమ్మర వీధిలో పథకాలను వివరిస్తున్న ప్రజాప్రతినిధులు



శెట్టూరు: ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయం తెలుసుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

- 'జగనన్నే మా భవిష్యత్'కు విశేష ఆదరణ

ఉరవకొండ: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి పట్టణంలో విశేష స్పందన లభిస్తోంది. బుధవారం పట్టణంలోని 5వ వార్డు కుమ్మర వీధిలో మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ వన్నప్ప ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ తిరిగారు. సచివాలయ కన్వీనర్, గృహసారథులు గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరు, ప్రభుత్వ పని తీరుపై ఆరా తీశారు. ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

బొమ్మనహాళ్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలోనే ప్రజలకు మేలు జరిగిందని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వెంకటాక్షిపతిరెడ్డి అన్నారు. మండలంలోని గోనేహాళ్‌లో ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో జగనన్న గెలుపే లక్ష్యంగా గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు.

కంబదూరు: మండల కేంద్రంలోని పలు కాలనీల్లో సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్ ఆధ్వర్యంలో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నీలి శంకరప్ప, ఎంపీటీసీ కుమార్, సచివాలయ కన్వీనర్లు రామస్వామి, రిజ్వాన్, కిరణ్, చంద్ర, నాగన్న, వార్డు మెంబర్లు రమేష్, ప్రసాద్, రాజు, నాయకులు వెంకటప్ప, వెంకటేశులు, విల్సన్, ఈడిగ మారుతి, రాముస్వామి, కుమార్, క్రాంతి, ప్రసాద్ పాల్గొన్నారు.

శెట్టూరు: సుపరిపాలన అందించిన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొమ్మజ్జి రమేష్, మాజీ ఉప సర్పంచ్ పోస్ట్ రామకృష్ణ, టైలర్ వన్నూరుస్వామి, ఆనంద్ పాల్గొన్నారు.

రాయదుర్గం: పట్టణంతో పాటు ఐదు మండలాల్లోనూ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఉత్సహంగా సాగింది. మరో 30 ఏళ్ల పాటు సీఎంగా జగన్ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. పట్టణంలోని 6వ వార్డులో ఇంటింటికీ తిరిగిన కౌన్సిలర్ తట్టే మంజు స్టిక్కర్లు అతికించారు.

బ్రహ్మసముద్రం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రజల చెంతకే సంక్షేమ పథకాలు అందాయని ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ బసవరాజు అన్నారు. బుధవారం బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ పూజ, రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, పాలబండ్ల చంద్రశేకర్ రెడ్డి, దేవపుత్ర, తిమ్మరెడ్డి, రెడ్డెప్ప, మధుసుదన్, వైస్ సర్పంచ్ కొల్లప్ప పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోజగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జోరుగా సాగింది. ఆయా కార్యక్రమాల్లో యువజన విభాగం అధ్యక్షుడు డిష్ సురేష్, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ్, సర్పంచ్ భూమా కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మసముద్రం: ఇంటింటికీ కరపత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

అగ్ని ప్రమాదాల నివారణ అందరి బాధ్యత



కళ్యాణదుర్గం: ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ ఆఫీసర్ నజీర్ అహమ్మద్

రాయదుర్గంటౌన్: అగ్ని ప్రమాదాల నివారణలో అందరూ బాధ్యతగా వ్యవహరించాలని అప్పుడే అగ్ని ప్రమాద రహిత సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చని రాయదుర్గం అగ్నిమాప కశాఖ అధికారి ఆదిశేషయ్య తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ప్రమాదాలపై మాక్‌డ్రిల్ చేసి చూపించారు.

ఉరవకొండ: ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంభవించే అగ్ని ప్రమాదాలపై సిబ్బంది ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఉరవకొండ అగ్నిమాపక శాఖ అధికారి భీమలింగయ్య తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణపై మాక్‌డ్రిల్ చేపట్టారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారి మాట్లాడుతూ.. ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం జరిగినపుడు అడ్మిషన్‌లో ఉన్న రోగులను బయటకు తీసుకొచ్చే ప్రయత్నం జరగాలన్నారు. రోగులను సురక్షితంగా కాపాడినపుడే అగ్ని మంటలను అదుపులో తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అగ్నిప్రమాదాలు జరిగిన సమయంలో లిఫ్టలను ఎలాంటి పరిస్థితిలో వాడకూడదన్నారు.

కళ్యాణదుర్గం: అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని ఫైర్ ఆఫీసర్ నజీర్ అహమ్మద్ అన్నారు. స్థానిక ఆర్డీటీ ఆసుపత్రి ఆవరణలో బుధవారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్యాస్ ప్రమాదాలు జరిగినప్పుడు మంటలను ఎలా అదుపు చేయాలి? ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల ప్రయోగాత్మకంగా వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు చాకచక్యంగా వ్యవహరించాలన్నారు. ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు.

సంక్షిప్త సమాచారం

వరి గడ్డి దగ్ధం

వజ్రకరూరు: మండల పరిధిలోని గూళ్యపాళ్యం గ్రామంలో బుధవారం సాయంత్రం రైతు కురుబ లింగమూర్తికి చెందిన వరి గడ్డిపై నిప్పు రవ్వలు పడటంతో పూర్తిగా కాలిపోయింది. వివరాలు.. వరిగడ్డిని ట్రాక్టర్‌లో గడ్డివామిలోకి తీసుకెళ్తుండగా.. ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ విద్యుత్ స్తంభానికి తగిలింది. విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగలడంతో నిప్పు రవ్వలు గడ్డిపై పడటంతో పూర్తిగా కాలిపోయింది. సర్పంచ్ లక్ష్మయ్య, ఎంపీటీసీ ఈశ్వరమ్మ, గ్రామ కార్యదర్శి వెంకటేశులు తదితరులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. జరిగిన నష్టాన్ని తహసీల్దార్ అనిల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు.

సెల్ టవర్ బ్యాటరీల చోరీ

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలోని ఎయిర్‌టెల్ సెల్ టవర్‌కు సంబంధించిన బ్యాటరీలను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు ఎస్ఐ శివ తెలిపారు. బుధవారం తెల్లవారుజామున గ్రామం మధ్యలో ఉన్న ఎయిర్‌టెల్ టవర్‌కు ఉన్న 24 బ్యాటరీలను చోరీ చేశారన్నారు. వీటి విలువ రూ.3.75 లక్షలు ఉంటుందన్నారు. సెల్ టవర్ సిబ్బంది చిరంజీవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభం

కళ్యాణదుర్గం: మండల పరిధిలోని పాలవాయి గ్రామంలో కార్పేడియమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామీణ మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలన్న లక్ష్యంతో కుట్టుమిషన్ శిక్షణను ప్రారంభించినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు, పాస్టర్లు జయపాల్, రమణ, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ దేవరాజ్, జాన్‌పాల్ తెలిపారు. క్రీస్తు యేసు కృపతో ఈ కేంద్రంలో 20 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందించడం గొప్ప విషయమన్నారు. ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీచర్ గంగమ్మ, మహిళలు పాల్గొన్నారు.

'రఘువీరారెడ్డిపై విష ప్రచారం తగదు'

కళ్యాణదుర్గం: మాజీ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డిపై విష ప్రచారం తగదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. స్థానిక సీనియర్ నాయకుడు మాల ఎర్రిస్వామి స్వగృహంలో బుధవారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రఘువీరారెడ్డి సేవలు కాంగ్రెస్ పార్టీకి ఎంతో కీలకమన్నారు. ఆయన సేవలను వినియోగించుకునేందుకు కీలక పదవులను కట్టబెట్టే యోచనలో పార్టీ ఉన్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేస్తారన్న విషయంపై ఇంకా స్పష్టత లేదన్నారు. పార్టీ పీసీసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు తిమ్మప్ప, ఏ బ్లాక్ అధ్యక్షుడు జియావుద్దీన్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై ర్యాలీ

ఉరవకొండ: మండల పరిధిలోని బూదగవి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలు, ఆలయాలు, సచివాలయ ఆవరణలో బుధవారం ఉరవకొండ మహాత్మ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బసవరాజు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు సత్యనారాయణ, ఇషాక్‌అహ్మద్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చెట్ల మొక్క విశిష్టత తెలుసుకుని విధిగా మొక్కలు నాటాలన్నారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నాటిన మొక్కలను సంరక్షించేలా బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం చెట్ల పెంపకం విశిష్టతను వివరిస్తు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల ఏఓ కెకె ప్రసాద్, కళాశాల కరస్పాడెంట్ షాహీన్ పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి

కళ్యాణదుర్గం: చదువుల పేరుతో అమాయక ప్రజలను అడ్డగోలుగా మోసం చేస్తూ ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న నారాయణ ప్రైవేట్ విద్యా సంస్థను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని నారాయణ విద్యాసంస్థ ఎదురుగా బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు హనుమంతరాయుడు మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేయడం సరైంది కాదన్నారు. టెక్నో, ఈ-టెక్నో, ఐకాన్, జెడ్‌ఎఫ్ టీబీ, కోస్పార్క్ వంటి కోర్సుల పేర్లు చెప్పి అక్రమంగా అడ్మిషన్లు చేసుకుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఓ వైపు ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు కృషి చేస్తుంటే మరో వైపు కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు నిబంధనలు తుంగలోకి తొక్కుతున్నాయని ఆరోపించారు. ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న నారాయణ విద్యా సంస్థను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాలూకా ఉపాధ్యక్షుడు సాయికుమార్ నాయక్, పట్టణ ఉపాధ్యక్షులు క్రాంతి, వంశీ, సాయి, రాంబాబు పాల్గొన్నారు.